

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా


Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 95 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 06, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# కండ్లు తెరిచిన.. కర్నాటక !






## దేశానికే దిక్సూచి లాంటి నిర్ణయం చేశారు

● కులంపై జరిగే కుట్రలు నిర్మూలించబడాలి ● అసమాన తల వర్గ బేధం మారాలి ● అణగారిన వర్గాల హక్కులకు రక్షణ కల్పించబడాలి ● ఎస్సీ ఎస్టీల అణిచివేత ఇంకెంతకాలం ● వికలాంగులకు భరోసా ఉన్నట్టా లేనట్టా ● ప్రతి జిల్లాలో ఎస్సీ ఎస్టీ వికలాంగుల ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి ● రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జిల్లాలలో ఒకే ఒక్క ఎస్సీ ఎస్టీ న్యాయస్థానం ● కులం పేరుతో దూషణలు మతం పేరుతో దాడులు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి ● ప్రభుత్వాలు చేరదీయాల్సింది బలహీనులనా...బలిసినోళ్ళనా ● జనరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ వికలాంగులకు న్యాయం జరగడం లేదు ● ఎస్సీ ఎస్టీ వికలాంగులపై దాడులు కేసులు మానసిక వేధింపులు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి ● రాజకీయ రిజర్వేషన్లు బలిసినోనికా పేదోనికా ● డాక్టర్ బరిగెల శివ




**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

భారతదేశ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన నిర్ణయాన్ని అమలుపరిచిన కర్నాటక రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎంతో అభినందించాలని డాక్టర్ బరిగెల శివ తెలిపారు. దేశవ్యాప్తంగా కుల నిర్మూలన జరగకపోయినప్పటికిని అణగారిన వర్గాలలో షెడ్యూల్ కులాలకు చెందిన ఎస్సీ, ఎస్టీలు, వికలాంగులు, అనుభవిస్తున్న ఇబ్బందులు ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉన్నాయని వాటిని నియంత్రించడం కోసం కర్ణాటక రాష్ట్రం తీసుకున్న నిర్ణయాన్ని ఎంతో గౌరవించాలని అభినందించారు. కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వుల రూపంలో హెచ్డి/180/పిఓపి/2023 దివి06/12/2024 ఆధారంగా బిఎన్ఎస్ఎస్ ఆక్ట్ లోని క్లాస్( యు) సబ్ సెక్షన్(1) ఆఫ్ సెక్షన్(2) ఆక్ట్ నెంబర్ 46 2023 ప్రకారం 33 జిల్లాలకు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ అమలులోనికి

- మిగతా 2లో..


## తెలంగాణలో భానుడి భగభగ

ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

పెరుగుతున్న పగటిపూట ఉష్ణోగ్రతలు

ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు

వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచన




2

## ఏపీఎస్ ఆర్టీసీ దివ్యాంగులకు గుడ్ న్యూస్

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం..

ఎస్కార్ట్‌కు 50 శాతం రాయితీ..




4

## సీఎం సలహాదారు పదవికి వేం నరేందర్ రెడ్డి రాజీనామా

3

**గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ**

గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి

2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు

ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం

కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం



6



## మళ్ళీ మెరిసిన సంజూ

## ఫైనల్లో భారత్


కోట్లమంది ప్రజల ఆశలను నిలిపిన శాంసన్

పోరాడి గెలిచిన భారత్

ఫైనల్లో కూడా ఇదే రకమైన ప్రదర్శనను కనపర్చాలని ఆశిస్తున్నాం : డాక్టర్ బరిగెల శివ

2

# కండ్లు తెరిపించిన కర్ణాటక



# ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై సి.కె.ఎం కళాశాలలో కార్యక్రమం

**వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుజాత**





**వరంగల్, 05 మార్చి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ నగరంలోని సి.కె.ఎం కళాశాలలో ట్రాఫిక్ నియమాలు, వాటి ప్రాముఖ్యతపై గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ ట్రాఫిక్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుజాత విద్యార్థులకు రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలను వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంకెన్ డ్రైవింగ్), హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించకుండా ప్రయాణించడం, అధిక వేగంతో వాహనం నడపడం, అలాగే రాంగ్ రూట్‌లో వాహనం నడపడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనల వల్ల జరిగే ప్రమాదాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా కళాశాలల్లో జరుగుతున్న ఈవ్ టీజింగ్ మరియు ర్యాగింగ్ వంటి సమస్యలను నివారించాల్సిన అవసరాన్ని కూడా వివరించారు. విద్యార్థులు బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ, రోడ్డు భద్రత నియమాలను పాటించడంతో పాటు కళాశాల ప్రాంగణంలో క్రమశిక్షణ మరియు పరస్పర గౌరవాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొని ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత మరియు సామాజిక బాధ్యతపై అవగాహన పొందారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తామని హామీ ఇచ్చారు.

# మళ్ళీ మెరిసిన సంజూ

**ఫైనల్లో భారత్**
**కోట్లమంది ప్రజల ఆశలను నిలిపిన శాంసన్**
**పోరాడి గెలిచిన భారత్**
**ఫైనల్లో కూడా ఇదే రకమైన ప్రదర్శనను కనపర్చాలని ఆశిస్తున్నాం**
**డాక్టర్ బరిగెల శివ**



**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

కీలక మ్యాచ్లో విజయం సాధించిన భారత జట్టు టి20 వరల్డ్ కప్ ఫైనల్స్ కు చేరుకోవడం పట్ల జట్టు క్రీడా స్ఫూర్తిని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ పూర్తిస్థాయిలో అభినందించారు. గురువారం సాయంత్రం జరిగిన మ్యాచ్ లో భారత జట్టు అత్యంత శక్తివంతమైన ఇంగ్లాండ్ జట్టుతో పోటీపడి సెమీఫైనల్స్ లో విజయం సాధించి ఫైనల్ కు చేరుకుందని భారత జట్టు గెలుపులో బ్యాట్స్మెన్ గా సంజూ శాంసన్ కీలకపాత్ర పోషించగా బౌలింగ్లో భూమ్రా మరో కీలక పాత్ర పోషించి జట్టు విజయంలో ప్రధాన ఆటగాల్లుగా నిలిచారని తెలుపలందులకు గర్వపడుతున్నామన్నారు. సెమీఫైనల్స్ లో ఇంగ్లాండ్ జట్టును ఓడించడానికి భారత జట్టు కనపరచిన సమిష్టి కృషి చివరి నిమిషం వరకు పోరాడి గెలిచిన తీరు ప్రపంచ క్రికెట్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆల్ రౌండ్ ప్రతిభను కనపరిచిన భారత జట్టు ఫైనల్స్ లో న్యూజిలాండ్ గేట్ తో తలపడనుండగా అద్భుతమైన ప్రతిభను కనపరిచి ఫైనాన్స్లో కప్పు గెలవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నామన్నారు. గెలుపు కోసం చివర వరకు పోరాడుతున్న తీరు క్రీడా స్ఫూర్తికి అద్దం పట్టే విధంగా ఉందని తెలిపారు. 145 కోట్ల భారతీయుల ఆత్మగౌరాణి భారత జట్టు నిలబెట్టిందని కితాబిచ్చారు.

# టోలీచౌకిలో ఘోర ప్రమాదం..

**భవనంపై నుండి పడి కార్మికులు మృతి**
**నిర్మాణం కోసం కట్టిన గోవా కర్రలు కూలి నలుగురు కార్మికులు మృతి**
**మరికొందరికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు**
**సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్‌లోని టోలీచౌకిలో ఘోర ప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల భవనం నిర్మాణం కోసం కట్టిన గోవా కర్రలు కూలి నలుగురు కార్మికులు మృతి చెందగా, ఆరుగురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం సమయంలో 10 నుండి 12 మంది కార్మికులు పని చేస్తున్నట్లు తెలుస్తోంది. భవనం నిర్మాణం కోసం గోవా కర్రలతో కట్టిన పరంజా కుప్పకూలడంతో ఘటనా స్థలంలోనే ముగ్గురు చనిపోయారు. ఆసుపత్రికి తరలిస్తుండగా ఒకరు మృతి చెందారు. ప్రమాదంలోని బాధితులంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారని తెలుస్తోంది. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా భవనం నిర్మిస్తుండటమే ఈ ప్రమాదానికి కారణమనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రమాదం గురించి తెలియగానే పోలీసులు, రెవెన్యూ, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుంది. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బిల్డర్ పరారీలో ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి.

మొదటి పేజీ తరువాయి

తీసుకొచ్చిన విధానం దేశంలో పెను మార్పులు తీసుకొచ్చే విధంగా ఉందని గర్వపడ్డారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులో భాగంగా ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ యాక్ట్ 1989 ఆధారంగా ఎస్సీ ఎస్టీల హక్కులు కాపాడబడే విధంగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం చూపించిన చొరువ, అభిమానం, చారిత్రాత్మకమన్నారు. అంటరానితనం(అంటచబిలిటీ)వేధింపులు(హరాస్మెంట్) దుర్మార్గము దూషణలు(అట్రాసిటీ) అను ప్రధాన అంశాలపై షెడ్యూల్ కులాలకు చెందిన ఎస్సీ ఎస్టీలు వేధింపులకు గురవుతున్నారని, దాడులకు గురవుతున్నారని, హత్యలకు గురవుతున్నారని, అక్రమ కేసులకు గురవుతున్నారని, వేధింపులు తట్టుకోలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారని,గమనించిన కర్ణాటక ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకు ఒక ఎస్సీ ఎస్టీ పోలీస్ స్టేషన్ నిర్మించి దివి 11/04/2025 అమల్లోనికి తీసుకువచ్చి ప్రతి జిల్లాలో పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తూ నడిపిస్తుండడం దేశ చరిత్రలో మిగిలిపోయే గొప్ప నిర్ణయం అన్నారు. ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనాన్ని నిర్మూలించబడాలి అనేది ప్రాథమికంగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందన్నారు. 1972లో షెడ్యూల్ కులాలకు చెందిన మంత్రిత్వ శాఖ సమావేశము భారత దేశ షెడ్యూల్ కులాలకు చెందిన భవనము న్యూఢిల్లీలో సమావేశం జరిగి (డిసీఈడీ)డైరెక్టర్ రేట్ ఆఫ్ సివిల్ రైట్స్ ఎంక్రోచ్మెంట్ ను ఏర్పాటు చేయాలని ఆనాడే నిర్ధారించడం జరిగిందని అప్పటి కాలం1974/1975లో అప్పుడే దానిని ప్రామాణికంగా తీసుకొని అంటచ్చబులిటీ అఫెన్స్ ఆక్ట్ 1995 ను పక్కాగా అమలుపరిచి భారతదేశానికి దిక్సూచిగా మారారని కితాబిచ్చారు. నేటి భారతదేశంలో ప్రతి రాష్ట్రంలో షెడ్యూల్ కులాలకు చెందిన ఎస్సీ ఎస్టీ వికలాంగులు కులాల పేరు మీద మతాల పేరు మీద అంగవైకల్యం పేరు మీద దాడులను ఎదుర్కొంటూ బ్రతకలేక చావలేక నానారకాల వేదనలను అనుభవిస్తున్నారని గుర్తుచేస్తూ అలాంటి సందర్భంలోనే భారతదేశ వ్యాప్తంగా కర్ణాటక రాష్ట్రం అమలుపరిచిన ప్రతిష్టాత్మక నిర్ణయాన్ని ఆదర్శంగా తీసుకుంటూ అన్ని రాష్ట్రాలలో ఆయా రాష్ట్రాల పరిధిలోని జిల్లాలలో జిల్లాకు ఒక ఎస్సీ ఎస్టీ పోలీస్ స్టేషన్ను ఏర్పాటుచేసి అమలుపరచాలని సూచించారు. ఇప్పటికే ఆయా రాష్ట్రాలలో జిల్లాల వారిగా పోలీస్ స్టేషన్లో మహిళా పోలీస్ స్టేషన్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడియుండగా ఎస్సీ ఎస్టీ పోలీస్ స్టేషన్లను అమల్లోకి తీసుకువచ్చి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు షెడ్యూల్ కులాల ప్రజలకు రక్షణ కల్పించాలని తెలిపారు. సాధరణ పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీలను విపరీతంగా చిన్నచూపు చూస్తూ దారుణమైన అవమానాలకు గురి చేయడమే కాకుండా రాజకీయ ఒత్తిళ్లతో రాజకీయ ప్రోత్బలంతో రాజకీయ కక్ష సాధింపులతో భరించరాని కేసులలో ఇరికిస్తూ విపరీతంగా కొట్టి చంపుతుండడమే కాకుండా ఎస్సీ ఎస్టీల ప్రాణాలను తోడేస్తున్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగా ఎస్సీ ఎస్టీ కులాలలో అభివృద్ధి చెందుతున్న రాజకీయ నాయకులు షెడ్యూల్ కులాలకు చెందిన వారమని మరచిపోయి అదే సామాజిక వర్గాలపై కక్షపూరితమైన దాడులు చేస్తున్నారని అందులో భాగంగానే ఎస్సీ ఎస్టీల జీవితాలు అణగారి పోతున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వాల ఆలోచనలు ఏ విధంగానైనా ఉన్నప్పటికీ అన్ని రాష్ట్రాలలో ఎస్సీ ఎస్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలను సమన్వయ పరచడంలో పూర్తిగా విఫలమయ్యారని స్పష్టంగా తేలిపోతుందన్నారు. ఏ రాష్ట్రంలో చూసిన ఎస్సీ ఎస్టీల జనాభా ఎస్సీ ఎస్టీల ఓట్లు రాష్ట్ర ప్రభుత్వాలను ఏర్పాటు చేసే స్థాయిలో ఉంటున్నప్పుడు అంతే స్థాయిలో అణిచివేతను ఎదుర్కొంటున్నది మాత్రం వాస్తవమన్నారు. విద్య వైద్యం ఉద్యోగం నివాసం లాంటి ప్రధాన అంశాలలో ఎస్సీ ఎస్టీలు వికలాంగులు ఎంతో వెనుకబడిపోయారని వారిని అభివృద్ధి పరచడం కోసం వారి హక్కులను బలోపేతం చేయడం కోసం అన్ని రాష్ట్రాలలో జిల్లాల వారీగా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తూ ఎస్సీ ఎస్టీలతోపాటు వికలాంగుల హక్కులకు ప్రత్యేకమైన భద్రతను కల్పించాలని వాళ్ల ప్రాణాలకు ప్రత్యేక రక్షణను కల్పించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ వికలాంగులపై మమకారం ఉన్న ప్రతి ప్రభుత్వం తక్షణ కర్తవ్యంలో భాగంగా అన్ని రాష్ట్రాలలో జిల్లాల వారీగా ప్రత్యేక పోలీస్ స్టేషనులను ఏర్పాటుచేసి వాళ్ళ చిత్తశుద్ధిని నిరూపించుకుంటారని ఆశించాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమాలతో జీవించే కుటుంబాలు 90 కోట్లకు పైన ఉంటుండగా అందులో 80 కోట్ల మంది ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులేనన్న సంగతిని ప్రభుత్వాలు మర్చిపోకూడదన్నారు. అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ వికలాంగులు సంపన్న వర్గాల దాడులను, ధనిక వర్గాల దాడులను, అగ్రవర్ణాల దాడులను, తట్టుకొని జీవించడం ఎంతో కష్టమవుతుందన్నారు. ఏ రాష్ట్రంలో చూసిన దళితులపై దాడులు ఉన్నత స్థాయికి పెరిగిపోయాయని సునాయసంగా ప్రాణాలను తీస్తూ ఎలాంటి కేసులు లేకుండా బయటపడుతున్న సందర్భాలు వేళల్లో కలవన్నారు. షెడ్యూల్ కులాలకు చెందిన ప్రజాప్రతినిధులైతే ప్రభుత్వాలకు ప్రభుత్వ నాయకులకు గులాంగిరి చేస్తూ సొంత సామాజిక వర్గ ప్రజల ఆత్మగౌరవాలను జీవన విధానాలను తాకట్టుపెట్టి బ్రతుకుతున్నారని వాళ్ళందరూ కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రయాసపడుతూ ఆస్తుల సంపాదనలో ఆరితేరుతున్నారని ఆయా సామాజిక వర్గ ప్రజలను రక్షించుకోవాలనే సోయి లేకుండా పోతుందన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఉన్నటువంటి డీజీపీలు ప్రిన్సిపాల్ హోమ్ సెక్రటరీలు ప్రభుత్వ పెద్దలను ముఖ్యమంత్రిలను హోం శాఖ మంత్రులను మెప్పిస్తూ సాధ్యమైనంత మేర జిల్లాల వారీగా ఎస్సీ ఎస్టీ వికలాంగుల పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసి వాళ్ళ జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. ఇలాగుననైనా రాజ్యాంగ హక్కులను కాపాడిన వాళ్ళు అవుతారని గుర్తుకుచేస్తూ ఎస్సీ ఎస్టీ వికలాంగుల ప్రజల జీవితాలకు రక్షణ కవచంల నిల్వాలని ప్రత్యేకంగా గుర్తు చేశారు. దేశంలో జరుగుతున్న రాజకీయ పెను మార్పులను పరిగణలోనికి తీసుకుంటుండగా దళితులు బహుజనులు ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన ప్రజలు వికలాంగులు కనీసపు బ్రతుకుతెరువు కోసం నోచుకోలేకపోతున్నారని దేశవ్యాప్తంగా 145 కోట్ల జనాభాలోఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వికలాంగులే 130 కోట్లకు పైన ఉంటారన్నది వాస్తవమని వాళ్ళ హక్కుల రక్షణకు వాళ్ళ మనోభావాల కాపుదల ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వాలు వెన్నుదండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఏ రాష్ట్రంలో చూసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ల ప్రతాపం ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతున్నందున ప్రజలకు పెద్దగా మేలు జరగలేకపోతుందని జిల్లాకు ఒక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయబడినట్లైతే ఎస్సీ ఎస్టీ వికలాంగుల జోలికి రావాలంటేనే ఇతరులు గజ్జున వణికిపోయే ఆస్కారం ఉంటుందన్నారు. అన్ని జిల్లాలలో నూతన ఎస్సీ ఎస్టీ వికలాంగుల పోలీస్ స్టేషన్ల ఏర్పాటుతో ప్రజలకు మేలు చేయండి అంటూ ప్రభుత్వాలను కోరారు.

**వికలాంగులను అణిచివేస్తున్న వెన్నుపోటు దారులు.**

ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలు చట్టం ఏర్పాటు చేసినప్పటికిని వాటిని అమలుపరచకుండా ఎస్సీ ఎస్టీ కోర్టులకే పరిమితం చేస్తూ అన్ని జిల్లాల్లో కేసులను అప్పగించడం జరిగిందని వాపోయారు. జనరల్ పోలీస్టేషన్లో వికలాంగులను వైకల్యం పేరుతో అవమానించారా అంటూ పోలీస్ అధికారులు ఆరాతీస్తూ పరిపరి విధాల పదజాలాలతో వైకల్యం పేరు మీద మానసికంగా శారీరకంగా అంగవైకల్యంగా పరికరాల పేరు మీద ఎదుగుదల పేరు మీద వేధిస్తూ ఆయా పోలీస్ స్టేషన్లో ఇవ్వబడుతున్న వినతి పత్రాల మీద వికలాంగులనే అవహేళన పరుస్తూ మానసిక వేధింపులకు గురి చేస్తున్న సంఘటనలు వేలలో కలవన్నారు. ఎన్నో సందర్భాలలో అవమానాలు అవహేళనలు చేస్తున్న అధికారులు సకలంగుల తరపున కొమ్ముకాస్తున్న సందర్భాలు లెక్కలేనని కలవన్నారు. పోలీస్ స్టేషన్లోనికి వికలాంగులు వినతి పత్రాలు తీసుకొని వెళితే వాళ్లనే అపనిందలపాలు చేస్తూ అవమానాల పాలు చేస్తున్నారన్నది వాస్తవం అన్నారు. అసలు కైతే వికలాంగుల హక్కుల చట్టం 2016 సెక్షన్ 92 అనేది ఒకటి ఉందని కూడా పోలీసులు అందరికీ అవగాహన కల్పించబడ లేకపోవడం సిగ్గుచేటుగా మారిందన్నారు. ఎక్కడ చూసినా వికలాంగులను సామెతల రూపంలో సకలందులు అపహాస్యాలకు అవమానాలకు వేధింపులకు నిత్యం గురి చేస్తూనే ఉన్నారని వికలాంగుల జీవితాలతో సకలాంగులు ఆటలాడుకోవడం నిరంతర ప్రక్రియ లాగా జరిగిపోతుందన్నారు. వికలాంగుల రక్షణ కోసం వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక సంక్షేమాలను ఏర్పాటు చేయాలని కోరారు. వికలాంగుల జీవితాలను చిన్న చూసే ప్రభుత్వాలు రానున్న కాలంలో మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.

# అనారోగ్యంతో యువకుడు మృతి ఆర్థిక సహాయం అందించిన తోటి స్నేహితులు

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా దోమ మండలం బస్ పల్లి గ్రామంలో ఈరోజు అనారోగ్యంతో బ్యాగరి ఆనంద్ అనే యువకుడు మరణించాడు. ఈ వార్త విన్న వారి 2009-2010 బ్యాచ్ టెన్త్ క్లాస్ మిత్రులు అందరూ కలిసి రూ. 13000 వేలు ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందించారు. తోటి మిత్రులు మాట్లాడుతూ.. మా ఫ్రెండ్ ఆత్మ శాంతి కలగాలని కోరుకుంటూ.. నిన్నటి వరకు మాతో ఉంటూ, ఈరోజు మమ్మల్ని అందరిని వదిలి వెళ్తాడని ఊహించలేదు. ఆనంద్ మా మదిలో ఎప్పుడూ బ్రతికే ఉంటాడు అని కన్నీరు పెట్టుకున్నాడు. ఈ కార్యక్రమంలో బాలరాజు, సల్మాన్, యాదగిరి, ఆఫ్రోజ్, సమీర్, శ్రవణ్, మల్లేష్, మల్లయ్య, రవి కుమార్ ఆఫ్రోజ్, చోటు, నగేష్, నిరంజన్, మనోహర్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.




# అనారోగ్యంతో యువకుడు మృతి ఆర్థిక సహాయం అందించిన తోటి స్నేహితులు


**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా దోమ మండలం బస్ పల్లి గ్రామంలో ఈరోజు అనారోగ్యంతో బ్యాగరి ఆనంద్ అనే యువకుడు మరణించాడు. ఈ వార్త విన్న వారి 2009-2010 బ్యాచ్ టెన్త్ క్లాస్ మిత్రులు అందరూ కలిసి రూ. 13000 వేలు ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందించారు. తోటి మిత్రులు మాట్లాడుతూ.. మా ఫ్రెండ్ ఆత్మ శాంతి కలగాలని కోరుకుంటూ.. నిన్నటి వరకు మాతో ఉంటూ, ఈరోజు మమ్మల్ని అందరిని వదిలి వెళ్తాడని ఊహించలేదు. ఆనంద్ మా మదిలో ఎప్పుడూ బ్రతికే ఉంటాడు అని కన్నీరు పెట్టుకున్నాడు. ఈ కార్యక్రమంలో బాలరాజు, సల్మాన్, యాదగిరి, ఆఫ్రోజ్, సమీర్, శ్రవణ్, మల్లేష్, మల్లయ్య, రవి కుమార్ ఆఫ్రోజ్, చోటు, నగేష్, నిరంజన్, మనోహర్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



# పంటల సాగులో డ్రోన్ల వినియోగం పెంచాలి





**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**హన్మకొండ, 05 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. ముఖ్యంగా పంటల సాగులో డ్రోన్ల వినియోగం రైతులకు సమయం, ఖర్చు ఆదా చేయడంతో పాటు పనితీరును మెరుగుపరుస్తుందని ఆయన పేర్కొన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో నాబార్డ్ పథకం కింద వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలోని రైతు సేవా సహకార సొసైటీ (నందనం)కు వ్యవసాయ డ్రోన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు సేవా సహకార సొసైటీ (నందనం), పిఏసిఎస్ నర్సంపేట, పిఏసిఎస్ నెల్లికుదురు సంస్థలకు అందజేయనున్న మూడు డ్రోన్లకు సంబంధించిన వివరాలను వ్యోమిక్ డ్రోన్స్ సంస్థ ప్రతినిధులు హనుమ, జగదీష్ కలెక్టర్‌కు వివరించారు. ఒక్క డ్రోన్ ఎన్ని ఎకరాల్లో పిచికారీ చేయగలదో, రైతులకు కలిగే ప్రయోజనాలు ఏమిటో, డ్రోన్ పైలెట్లకు శిక్షణ ఇచ్చారా అనే అంశాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రోన్ల ద్వారా ఎరువులు, పురుగుమందులను సమర్థవంతంగా పిచికారీ చేయడం సాధ్యమవుతుందని తెలిపారు. దీనివల్ల కార్మికుల అవసరం తగ్గి, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేయడం సాధ్యమవుతుందని అన్నారు. రైతులు ఈ సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకుని పంటల ఉత్పత్తిని పెంచుకోవాలని సూచించారు. అనంతరం రైతు సేవా సహకార సొసైటీ (నందనం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూరల్ మార్ట్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ విక్రయానికి ఉంచిన వివిధ రకాల ఉత్పత్తులను పరిశీలించారు. రూరల్ మార్ట్ నిర్వహణ ఎంతో మెరుగ్గా ఉందని ప్రశంసిస్తూ, ఇదే విధంగా కొనసాగించాలని నిర్వాహకులను ప్రోత్సహించారు. ప్రజలు రూరల్ మార్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి చంద్రశేఖర్, వరంగల్ అధికారి చైతన్య, హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల డిసిఓలు సంజీవరెడ్డి, నీరజ, హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఏడిఏ ఆదిరెడ్డి, సహకార శాఖ ఏరియా అధికారి జగన్మోహన్ రావు, సర్పంచులు రఘువంశీ, రాజు తదితరులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. మీకు కావాలంటే దీనికి చిన్న, ఆకర్షణీయమైన పత్రికా టైటిల్‌లు (5--6) కూడా తయారు చేసి ఇస్తాను.




# తెలంగాణలో భానుడి భగభగ

**ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**
**పెరుగుతున్న పగటిపూట ఉష్ణోగ్రతలు**
**ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు**
**వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచన**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ములుగు, ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీమ్, నాగర్ కర్నూలు, నిజామాబాద్ తదితర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సిద్దిపేట తదితర జిల్లాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# చమురు సరఫరాకు అంతరాయం..

**భారత్‌కు 95 లక్షల బ్యారెళ్ల రష్యా చమురు!**



**(ఇండియా జై భీమ్ న్యూస్)**

పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా చమురు సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో భారత్‌కు ముడి చమురును మళ్లించడానికి రష్యా సిద్ధంగా ఉంది. ప్రస్తుతం కేవలం 25 రోజులకు సరిపడ ముడి చమురు నిల్వలు మాత్రమే భారత్ వద్ద ఉన్నాయి. అదేవిధంగా గ్యాసాయిల్, గ్యాసోలిన్, ఎల్‌పీజీ కూడా పరిమిత పరిమాణంలోనే రిఫైనరీల వద్ద ఉన్నాయి. రానున్న 10-15 రోజులు పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగితే ప్రత్యామ్నాయ సరఫరా కోసం భారత ప్రభుత్వం అన్వేషిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. భారత్ దిగుమతి చేసుకుంటున్న ముడి చమురులో దాదాపు 40% హెర్మూజ్ ద్వారా జరుగుతున్నది. ఈ జలసంధి మార్గం దాదాపు మూతపడడంతో ప్రత్యామ్నాయ సరఫరా కోసం భారత్ అన్వేషించక తప్పని పరిస్థితి నెలకొంది. భారతీయ రిఫైనరీలు రోజుకు సుమారు 56 లక్షల బ్యారెళ్ల చమురును శుద్ధి చేస్తాయి. అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి దాడుల దరిమిలా ఇరాన్ ప్రతిదాడులకు పాల్పడడంతో హెర్మూజ్ జలసంధి సమీపంలో వందలాది చమురు నౌకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు చమురు సరఫరాకు రష్యా అంగీకరించినట్టుసమాచారం.

# న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**






**(ధర్మసాగర్ జై భీమ్ న్యూస్)**

పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ఆయా గ్రామాల్లోకి ప్రజల జీవన శైలి, పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా జరిగే నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు, బీట్లు, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణ పై స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్ కు సంబందించి రికార్డులను సీపీ పరిశీలించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, విధి నిర్వహణలో అలసత్వంతో వ్యవహరించకుండా విధులు నిర్వహించాలని, ముఖ్యంగా పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలియజేసారు. పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తో పాటు, ఎస్. ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సలహాదారు పదవికి వేం నరేందర్ రెడ్డి రాజీనామా

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి రాజ్యసభ రేసులోకి రావడంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. రాజ్యసభ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఆయన పేరును ఖరారు చేయడంతో, సాంకేతిక కారణాల దృష్ట్యా ఆయన తన ప్రభుత్వ సలహాదారు పదవికి రాజీనామా చేశారు. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి 'లాభదాయక పదవుల్లో' ఉండకూడదనే నిబంధన ఉండటంతో, నామినేషన్ దాఖలుకు ముందే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. వేం నరేందర్‌రెడ్డి రాజీనామాను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆమోదించారు. రాజీనామా ప్రక్రియ ముగిసిన వెంటనే, వేం నరేందర్‌రెడ్డి మరో కాంగ్రెస్ అభ్యర్థి, ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో కలిసి అసెంబ్లీలో తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

# పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై సోషల్ మీడియాలో ప్రచారం అసత్యం

**కాజీపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న**

**కాజీపేట్, 05 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ఇటీవలి రోజులుగా సామాజిక మాధ్యమాలలో పెండింగ్ ట్రాఫిక్ చలానాలను జాతీయ మెగా లోకదాలత్‌లో డిస్కౌంట్‌తో పరిష్కరించుకోవచ్చని ప్రచారం జరుగుతున్నది పూర్తిగా అసత్యమని కాజీపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న స్పష్టం చేశారు. కొంతమంది సోషల్ మీడియాలో వీడియోలు, సందేశాల ద్వారా ఈ నెల 14 లేదా 28 తేదీల్లో జరిగే జాతీయ మెగా లోకదాలత్‌లో ట్రాఫిక్ చలాన్లకు రాయితీ ఉంటుందని ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు. అయితే అలాంటి ఎలాంటి నిర్ణయం ప్రభుత్వం లేదా పోలీస్ శాఖ నుంచి వెలువడలేదని స్పష్టంచేశారు. ట్రాఫిక్ చలాన్లపై డిస్కౌంట్ లేదా ప్రత్యేక సడలింపులపై అధికారిక ఉత్తర్వులు జారీ అయినప్పుడు మాత్రమే ప్రజలకు సమాచారం అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం అలాంటి ఎలాంటి ఉత్తర్వులు లేవని వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసి ప్రజలను గందరగోళానికి గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, చలానాలకు గురికాకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. ఇప్పటికే వాహనాలపై పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలానాలను ఆలస్యం చేయకుండా చెల్లించి క్లియర్ చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో చలానాలు పెండింగ్‌లో ఉంటే వాహనాన్ని సీజ్ చేయడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కావడం, వాహన యజమాని పేరు మార్పు జరగకపోవడం వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. రోడ్డు మీద వాహనదారులకు ట్రాఫిక్‌కు సంబంధించిన ఎలాంటి సహాయం అవసరమైనా ట్రాఫిక్ పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. చివరిగా వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, "మీ వెనుక మీ కుటుంబం ఉంది" అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.

## కమర్పల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై ఆగ్రహం
వెంటనే శుభ్రపరిచాలని అధికారులకు ఆదేశం



**ఖిలా వరంగల్, 05 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలంలోని కమర్పల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు, ప్రాంగణం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు అనుకూలమైన పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం పాఠశాల యాజమాన్య బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. వంటగది పరిస్థితులు, వండిన ఆహారం మరియు నిల్వ ఉంచిన సరుకులను తనిఖీ చేసి విద్యార్థులకు పోషకాహారం నాణ్యతతో అందేలా చూడాలని సూచించారు. ఇదే పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులకు అందిస్తున్న పోషకాహార పదార్థాలు, వాటి నిల్వ విధానం, గడువు తేదీలను పరిశీలించారు. పిల్లలకు ఎల్లప్పుడూ తాజా మరియు నాణ్యమైన ఆహారం అందించాల్సిన అవసరాన్ని సంబంధిత సిబ్బందికి వివరించారు. పిల్లల ఆరోగ్యం, విద్యపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమా, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ ఆర్టీసీ దివ్యాంగులకు గుడ్ న్యూస్

### ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.. ఎస్కార్ట్‌కు 50 శాతం రాయితీ..

**(ఆంధ్ర ప్రదేశ్ జై భీమ్ న్యూస్)**

దివ్యాంగులకు శుభవార్త చెప్పింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం వారికి కల్పించింది.. అంతేకాదు.. ఇక, దివ్యాంగులతో ఎస్కార్ట్‌గా వచ్చేవారికి కూడా టికెట్ ధరలో 50 శాతం రాయితీ కల్పించనున్నారు.. దివ్యాంగుల సంక్షేమం, సామాజిక సమగ్రతను బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ఇంద్రధనుస్సు" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. ఈ పథకం ద్వారా అర్హులైన దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనుంది. ఏ పి స్ ర్ టీ సి విడుదల చేసిన ప్రకటన ప్రకారం, 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఈ సౌకర్యం వర్తిస్తుంది. ఈ ఉచిత రవాణా సౌకర్యం రైట్స్ అఫ్ పర్సన్స్ విత్ డిసబిలిటీస్ యాక్ట్ , (2016 సెక్షన్ 2) (జ్ సి ) కింద నిర్వచించబడిన దివ్యాంగులకు వర్తిస్తుంది.

**ఏ బస్సుల్లో ప్రయాణం ఉచితం?**

దివ్యాంగులు క్రింది 5 కేటగిరీల బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు: సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు.. అంతేకాదు.. వారికి ఎస్కార్ట్‌గా వచ్చేవారికి 50 శాతం రాయితీ ఇవ్వనున్నట్టు ప్రభుత్వం పేర్కొంది.. మార్చి 18, 2026న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ పథకం అధికారికంగా ప్రారంభించబడుతుంది. ఆ తరువాత రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి వస్తుంది. దివ్యాంగుల సామాజిక భాగస్వామ్యాన్ని పెంచడం, వారికి సులభమైన రవాణా సౌకర్యం కల్పించడం ఈ నిర్ణయంతో ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ పథకం ద్వారా వేలాది మంది దివ్యాంగులకు ప్రయోజనం చేకూరనుంది.


## ప్రేరణ ఫౌండేషన్ పలకలు పుస్తకాల పంపిణీ

**(వరంగల్ జై భీమ్ న్యూస్)**



ప్రేరణ ఫౌండేషన్ ద్వార ఏకశిలా పార్కులో ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రామీణ గిరిజన కోయ జాతి గ్రామ వాసులైన నిరక్షరాస్యులకు పలకలు, పుస్తకాలు, పఠాలు అందజేయడమైనది. ప్రేరణ సంస్థపర్వాటు చేసిన ఈ కార్యక్రమానికి వయోజన విద్యా వరంగల్ షాజెక్టు ఆఫీసర్ పుల్లూరు వేణు గోపాల్ మాట్లాడుతూ మహిళా అక్షరాస్యతా పెంపునకు కృషి చేస్తున్న గంగారం గ్రామ వయోజన గిరిజన ప్రతినిధి బోడసునీల్ ని అభినందించడం జరిగినది.జ్యోతిరావ్ పూలే స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాలకు రాత్రి బడి విద్యా కార్యక్రమాలు చేస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు ఉపిందర్, భారతి, శ్రీనివాస్, అశోక్ బాబు,జాన్ మార్క్, శ్రీలత మరియు సామాజిక కార్యకర్తలు హాజరై వాలంటీర్లుగా పనిచేస్తున్న వారికి అభినందనలు తెలిపారు.

**(కేయూ జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం ఫార్మాస్యూటికల్ విభాగానికి చెందిన పరిశోధకురాలు సరిత దునకాకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. "డెవలప్మెంట్ అండ్ ఇవాల్యుయేషన్ అఫ్ నానోకారియర్ బేస్డ్ ట్రాన్సడర్మల్ డ్రగ్ డెలివరీ సిస్టంస్ అఫ్ సెలెక్టెడ్ డ్రగ్స్ " అనే అంశంపై ఆమె విభాగ ఆచార్యురాలు ఆచార్య జే. కృష్ణవేణి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి పీహెచ్‌డీ పట్టా పొందారు. హనుమకొండకు చెందిన డాక్టర్ సరిత దునకాను విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంజుల లింబవాలి



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

మహదేవపుర నియోజకవర్గంలో వర్షపు నీటి ప్రవాహ వ్యవస్థను మెరుగుపరచడానికి మరియు చెరువుల డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడానికి, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో రిటైనింగ్ వాల్స్ మరియు యు–ఆకారపు డ్రెయిన్ల నిర్మాణంతో సహా అనేక అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే మంజుల అరవింద లింబావలి అన్నారు. బిలేశివాలే, వారణాసి, హూడి, బెలత్తూరు, చెన్నసంద్ర, పట్టండూర్ అగ్రహార, నాగొండనహళ్లి, రామగొండనహళ్లితో సహా నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలలో వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా మరియు చెరువులను రక్షించడానికి రిటైనింగ్ వాల్స్ మరియు యు–ఆకారపు డ్రెయిన్ల నిర్మాణం చేపట్టామని ఆమె చెప్పారు. దీనితో పాటు, దక్షిణ పినాకిని నది వైపు ప్రవహించే వర్షపు నీటి కాలువలు, వంతెనలు మరియు రిటైనింగ్ వాల్లను నిర్మించే పనులు కూడా జరుగుతున్నాయి. దీనివల్ల వర్షాకాలంలో నీటి స్తబ్దత మరియు వరదల సమస్య తగ్గుతుందని ఆమె చెప్పారు. నియోజకవర్గంలోని వివిధ చెరువులకు అనుసంధానించే డ్రెయిన్ల అభివృద్ధి ద్వారా పర్యావరణ పరిరక్షణ మరియు వర్షపు నీటి నిర్వహణపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ పనులు పూర్తయిన తర్వాత స్థానిక నివాసితులు ఎంతో ప్రయోజనం పొందుతారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. దశలవారీగా అభివృద్ధి పనులను పూర్తి చేసి, మహదేవపుర నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మంజుల అరవింద లింబావలి అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ గ్రామీణ మండల అధ్యక్షుడు హూడి పిల్లప్ప, నాయకులు రాజేష్, హగ్దూర్ శ్రీనివాస్, మధు, రమేష్, పవన్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.



పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి.) మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణను పరిశీలించేందుకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో కలిసి ఆయన క్యాంపస్‌తో పాటు నగరంలోని వివిధ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లోని మైక్రోబయాలజీ విభాగం, జియాలజీ విభాగం, కామర్స్ కళాశాల, హ్యూమానిటీస్ భవనం, సుబేదారి కళాశాలలను పరిశీలించి పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. నరసింహాచారి, విభాగాధిపతులు ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, డాక్టర్ ఈ. సుజాత, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ ఎం. లింగయ్య, డాక్టర్ చిలువేరు రాజ్ కుమార్, డాక్టర్ సంకేనేని వెంకట్ పాల్గొన్నారు. అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పి. శ్రీనివాస్ కూడా హాజరయ్యారు. పరీక్షలకు సుమారు 98 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు. – (కేయూ జై భీమ్ న్యూస్)



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై కలెక్టర్ సన్నాహక సమావేశం



**వరంగల్, 05 మార్చి 2926(జై భీమ్ న్యూస్)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం వరంగల్ కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబాబాద్ కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో నిర్వహించనున్న సమావేశానికి అధికారులు సమగ్రంగా సిద్ధం కావాలని ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న ప్రజా పాలన కార్యక్రమాలు, ప్రగతి ప్రణాళికలపై స్పష్టమైన సమాచారం సేకరించి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాల అమలు, అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలపై గత 99 రోజుల ప్రగతిని సమగ్ర నివేదిక రూపంలో సిద్ధం చేసి సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రతి శాఖ తమ పరిధిలో అమలవుతున్న కార్యక్రమాల వివరాలను ఖచ్చితంగా సేకరించి సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు స్థితిగతులపై సమగ్ర అవగాహనతో అధికారులు సమావేశానికి హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, జెడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హైద్రాబాద్, 05 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన సందర్భంగా వేం నరేందర్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, మాజీ పిఏసీఎస్ చైర్మన్ కరుణాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్‌ను పరిశీలించిన వైద్యాధికారులు






**హన్మకొండ, 05 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ బాలికల గురుకుల హాస్టల్‌లో విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో వైద్యాధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. హాస్టల్‌లోని వసతి గదులు, భోజనశాల, వంటగది, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య పరిస్థితులు తదితర అంశాలను పరిశీలిస్తూ అక్కడి పరిస్థితులపై అధికారులతో పాటు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాస్టల్ భవనం పరిస్థితి, గదుల పరిశుభ్రత, విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తాగునీటి సౌకర్యాలు మరియు ఆరోగ్య పరిరక్షణ చర్యలను వైద్యాధికారులు సమీక్షించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనం పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని సూచిస్తూ, వంటగదిలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని హాస్టల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థినులతో అధికారులు మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కొంతమంది విద్యార్థినులు తాగునీటి సమస్యతో పాటు భవనంలో మరమ్మతులు అవసరమని తెలిపారు. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, తాగునీరు పరిశుభ్రంగా అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారులు సూచించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ తరచుగా వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. హాస్టల్‌లో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. విద్యార్థినులకు ఆరోగ్యకరమైన వాతావరణం, సమయానికి పోషకాహారం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత హాస్టల్ నిర్వాహకులపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు భరత్ రెడ్డి, కృతిక రెడ్డి, రామకృష్ణ భార్గవ్ మాట్లాడుతూ, హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థినులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. పరిశుభ్రతను కచ్చితంగా పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగిస్తూ విద్యార్థినుల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.

# గత సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల చెల్లింపులపై స్పష్టత

**మంత్రి సీతక్క ఆదేశాలతో పంచాయతీ రాజ్ శాఖ మార్గదర్శకాలు**

**(తెలంగాణ జై భీమ్ న్యూస్)**



GOVERNMENT OF TELANGANA
PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT DEPARTMENT

Cir.Memo. No.01/Spl.CS. PR&RD (Peshi)/2026. dt:04.03.2026

Sub: PR&RD Department – Praja Palana – Pragati Pranalika 99 days action plan —State-wide Special Drive on Cleanliness, Sanitation, Institutional Maintenance, Records Management and Administrative Efficiency – From 06.03.2026 to 15.03.2026 – Instructions – Issued.

Ref: 1) Instructions of Hon'ble CM on 3rd March 2026 in Collector's Conference
2) Govt Memo No: 316/Plg.(V)/2026 Dated.04.03.2026 of Planning Department

-oOo-

The Praja Palana – Pragati Pranalika 99 days action programme will be implemented in the State with the objective of creating awareness at the grassroot level regarding various initiatives of the State Government.

2. As directed by the HCM during the District Collector's conference on 3rd March 2026, a preparatory meeting shall be held on 6th March 2026 at the erstwhile District level for "Praja Palana-Pragati Pranalika" 99 days action plan. This meeting shall be held under the Chairmanship of Hon'ble District in-charge Minister. The District Collector of erstwhile district shall take lead in organising this meeting.

3. After the preparatory meeting, the programme should take off on 1st theme of "Praja Palana-Pragati Pranalika" (Environmental cleanliness and File clearance) in all Gram Panchayats and Municipalities from 6th to 15th March 2026.


4. The first phase of this participatory programme envisages a 10-day State-wide Special Drive from 06.03.2026 to 15.03.2026, focusing of sanitation and improving the administrative efficiency in terms of file clearance. Disposal of the files in time bound manner to instill the faith of citizens in the Government. Therefore, activities shall be taken up to clean all Government offices and public institutions. The pending files in offices shall be listed out and disposed off as per rules during these 10 days from 6th to 15th March 2026.

5. The following is the day-wise schedule of activities that need to be implemented during the phase from 6th to 15th March, 2026 involving all public representatives:

| Day | Date | Activities |
|---|---|---|
| 1 | 6th March 2026 | •Preparatory meeting at erstwhile District level •Cleaning of office premises •Removal of scrap/unused material from all levels of offices – GP/Mandal/ZP |
| 2 | 7th March 2026 | •Cleaning of Schools, Anganwadis, Markets, Hostels, Bus stands and other public institutions in the Gram Panchayat area. |
| 3 | 8th March 2026 | • Campaign for 100% Collection of segregated waste at household level • Maintenance works to Compost sheds & mapping GPs with DRCCs |
| 4 | 9th March 2026 | • Disposal of accumulated solid waste • Special drive for Collection of e-Waste & proper disposal • Maintenance of facilities in Nature Parks |
| 5 | 10th March 2026 | • Cleaning of Roads • Desilting of drains to remove obstruction material in all drains. • Spreading of bleaching and lime |

గత సర్పంచ్‌లు చేపట్టిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపుల విషయంలో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ స్పష్టతనిచ్చింది. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులకు పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ శాఖ డైరెక్టర్ దివ్యా దేవరాజన్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం (15త్ ఫైనాన్స్ కమిషన్ ) కింద 2023-24 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీలకు టైడ్ కాంపొనెంట్ క్రింద రూ. 245.00 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి బేసిక్ అన్‌టైడ్ మరియు టైడ్ గ్రాంట్స్ కింద రూ. 640.07 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. గత సర్పంచ్‌ల పదవీకాలం 01.02.2024తో ముగిసిన నేపథ్యంలో, 2023-24 సంవత్సరానికి విడుదలైన టైడ్ కాంపొనెంట్ నిధులతో చేపట్టిన తాగునీరు, పారిశుధ్య పనులకు సంబంధించిన రికార్డులు అందుబాటులో ఉన్న మేరకు మాత్రమే గత సర్పంచ్ లకు బిల్లులు చెల్లించవచ్చని స్పష్టం చేశారు. 19.02.2026న జారీ చేసిన సర్క్యులర్ నం. సిపిర్ ఒర్ ఈ - జి 1/స్ సి ఫ్ ఎం /స్బ్ వి ఫ్ సి /2/2025 ద్వారా జిల్లాల పంచాయతీ ధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు గుర్తు చేశారు. 2023-24 టైడ్ కాంపొనెంట్ కింద విడుదలైన నిధులపై గత సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను రికార్డులు సరిచూసి చెల్లించాలని ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, గ్రామ పంచాయతీలకు అందుబాటులో ఉన్న నిధుల నుంచి (మల్టీ పర్పస్ వర్కర్ల వేతనాలు) చెల్లించాలని సూచించారు. ఈ మేరకు జిల్లాల స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# హైదరాబాద్‌లో 35,000 లంచం తీసుకుంటూ (జిఛ్ఎంసి )ఎగ్జామినర్‌ను ఏసీబీ అరెస్ట్



Press Note No.27 Dated: 05.03.2026

EXAMINER, ACCOUNT SECTION, GHMC OF SECUNDERABAD ZONAL OFFICE, HYDERABAD DISTRICT IS IN ACB NET

On 05.03.2026, the (AO) Sri Surya Vamsi Santosh, Examiner, Account Section, GHMC of Secunderabad Zonal Office, Hyderabad district was caught red handed by the ACB, City Range-II unit at his office, when he demanded the bribe amount of Rs. 40,000/- and accepted Rs. 35,000/- from the complainant for doing an official favour i.e. "processing and forwarding the retirement benefits file of the complainant to the Head Office, GHMC, for sanction.

The tainted bribe amount of Rs. 35,000/- was recovered from the possession of the AO at his instance. Thus, the AO performed his duty improperly and dishonestly to obtain undue advantage.

Therefore, the AO is being arrested and produced before the Hon'ble I Addl. Special Judge for SPE & ACB cases, Nampally for judicial remand. The case is under investigation. The details of complainant are withheld for security reasons.

CELL PHONE NUMBER -1064 (TOLL FREE NUMBER):

In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of ACB i.e., 1064 for taking action as per Law. ACB Telangana can also be contacted through social media platforms whatsapp (9440446106), facebook (Telangana ACB), X/formerly twitter (@Telangana ACB). The QR Code of ACB is displayed in all Government offices and prominent public to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.


P.R.
Anti-Corruption Bureau,
TG., Hyderabad.



**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో పనిచేస్తున్న (జిఛ్ఎంసి) అకౌంట్స్ సెక్షన్ ఎగ్జామినర్‌ను లంచం తీసుకుంటూ (ఏసీబీ) అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఫైల్‌ను( జి ఛ్ ఎం సి )హెడ్ ఆఫీస్‌కు పంపించేందుకు ?40,000 డిమాండ్ చేసి ?35,000 స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

# కమలాపూర్ పీహెచ్‌సీలో ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం



**కమలాపూర్, 05 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాఎజ)లో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్య అధికారులు తెలిపారు. ఈ వైద్య శిబిరం ఈ నెల 9వ తేదీ (సోమవారం) కమలాపూర్ పీహెచ్‌సీ ప్రాంగణంలో నిర్వహించబడుతుంది. ఈ శిబిరంలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు అందించనున్నారు. శిబిరంలో భాగంగా స్త్రీ ప్రసూతి, పిల్లల వైద్యం, కంటి, ఎముకలు, దంత, జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన నిపుణులు సేవలు అందించనున్నారు. స్త్రీ ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ మనీషా, పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ జీవన్ సాయి రెడ్డి, కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ వి.సింధుజ, ఎముకల వైద్య నిపుణుడు డాక్టర్ ఆర్.రాజు, దంత వైద్య నిపుణుడు డాక్టర్ అనిల్, జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ సుమంత్ పాల్గొని రోగులను పరీక్షించనున్నారు. ప్రత్యేకంగా గర్భిణీలు, చిన్నారులు మరియు వృద్ధులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్య అధికారులు సూచించారు. అనుభవజ్ఞులైన ఎంజీఎం వైద్యులచే ఉచిత వైద్య పరీక్షలు, సలహాలు అందించబడనున్న నేపథ్యంలో పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

# బయో మైనింగ్ పనుల్లో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**



**హన్మకొండ, 05 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

నగరంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనులను సమర్థవంతంగా అమలు చేసి, బయో మైనింగ్ పనుల్లో వేగం పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యూఎంసి) కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ (ఎస్.డబ్ల్యూ.ఎం) పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. నగరంలో చెత్త నిర్వహణకు సంబంధించిన పనులను వేగవంతం చేయడంతో పాటు సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోతన నగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు సంబంధించి ఆపరేషన్, నిర్వహణ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే బయో మైనింగ్ పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, కన్స్ట్రక్షన్ డెమోలిషన్ (సి అండ్ డి) వేస్ట్ టెండర్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నగరంలో వినియోగంలో ఉన్న స్వీపింగ్ మిషన్లు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హకా సంస్థకు చెందిన 66 వాహనాలు ఇప్పటికే నగరానికి చేరుకున్నాయని, ఇంకా 14 వాహనాలు త్వరలో చేరనున్నాయని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. అలాగే ఎంజీఎం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఎస్‌టీపీ (ఎస్.టి.పి) పనుల పురోగతిపై అధికారులు వివరించారు. ఎర్త్ వర్క్ పనులు పూర్తయ్యాయని, మరికొన్ని పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా దేశాయిపేటలో నిర్మిస్తున్న 2 ఎంఎల్‌డీ ప్లాంట్ పురోగతిపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. ఈ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈలు రవికుమార్, మహేందర్, డీఈలు కార్తీక్ రెడ్డి, రాజ్ కుమార్, రాగి శ్రీకాంత్, రోజా రాణి, రవి కిరణ్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విధ్వంసం చేయకుండానే మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు: కేటీఆర్

**సుందరీకరణ పనులు తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని సవాల్**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

విధ్వంసం చేయకుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూసీ పరివాహక ప్రాంతంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామని గుర్తు చేశారు. ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. హైదరాబాద్ నగరంలోని నాగోల్‌లో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని మండిపడ్డారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ రూ.16 వేల కోట్లతోనే ఆ పనులు చేయవచ్చని అన్నారు. మూసీ సుందరీకరణ పనులను తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని అన్నారు. పైగా ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తామని అన్నారు. హామీల అమలు కోసమే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఇంటిని నిర్మించినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు.

# కెనాల్ మోటార్ల దొంగతనాలు

**రైతులపై భారమైన దెబ్బ**

**15 రోజుల్లో 20 మోటార్లు ఎత్తుకెళ్లిన దుండగులు**

**లక్షల నష్టం, పోలీసులకు సవాలు**



**కమలాపూర్, 05 మార్చి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం బింపల్లి గ్రామంలో కే.సీ కెనాల్ ద్వారా సాగునీటిని పొందుతున్న రైతులు వరుస మోటార్ దొంగతనాలతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కెనాల్‌పై మోటార్లు అమర్చి పొలాలకు నీటిని పంపింగ్ చేస్తున్న రైతులు, గత 15 రోజులుగా జరుగుతున్న దొంగతనాల వల్ల తీవ్రంగా నష్టపోయామని వాపోతున్నారు. స్థానిక రైతుల వివరాల ప్రకారం, కేవలం రెండు వారాల వ్యవధిలోనే దాదాపు 20 మోటార్లను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. రాత్రి వేళల్లో కెనాల్ వద్దకు చేరుకుని మోటార్లను పూర్తిగా విప్పి, ముఖ్యంగా లోపలి కాపర్ వైర్ల కోసం దోచుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల మార్కెట్‌లో కాపర్ ధరలు పెరగడం ఈ దొంగతనాలకు కారణమై ఉండొచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దుండగులు మోటార్ మొత్తం బాడీని విప్పి తీసుకెళ్లడం వల్ల రైతులకు భారీ నష్టం వాటిల్లుతోంది. ఒక్కో మోటారు ధర పది వేల రూపాయలకుపైగా ఉండటంతో ఇప్పటివరకు మొత్తం లక్ష రూపాయలకు పైగా నష్టం జరిగిందని రైతులు తెలిపారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, కార్మిక ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ దొంగతనాలు తమను మరింత కష్టాల్లోకి నెట్టాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పంటలు పొట్టదశలో ఉన్నాయని, ఈ సమయంలో నీటిని అందించకపోతే దిగుబడి తీవ్రంగా పడిపోతుందని రైతులు చెబుతున్నారు. మోటార్లు లేక సాగునీరు అందకపోతే పంటలు ఎండిపోవచ్చని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకుని నష్టపరిహారం అందించాలని, కెనాల్ ప్రాంతంలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని వారు కోరుతున్నారు. కేవలం బింపల్లి గ్రామంలోనే కాకుండా కమలాపూర్ మండలం వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం. దీంతో ఈ వరుస దొంగతనాలు పోలీసులకు సవాలుగా మారాయి. ఇప్పటికే పోలీసులు హెచ్చరికలు జారీ చేసి, రాత్రి పహారా బలపరిచినట్లు తెలిపారు. ఈ ఘటనలపై దర్యాప్తు కొనసాగుతోందని, త్వరలోనే నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నవీన్ వెల్లడించారు. రైతులు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# తిరుపతిలో కవిత నోట 'జై ఆంధ్ర' నినాదం

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఒక నూతన ప్రస్థానాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న కల్వకుంట్ల కవిత తిరుపతి పర్యటనలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి. కొత్త పార్టీని ప్రకటించబోతున్నట్లు ఇప్పటికే సంకేతాలిచ్చిన ఆమె... తిరుమల శ్రీవారి మొక్కు తీర్చుకోవడానికి కుటుంబ సభ్యులు, జాగృతి నాయకులతో కలిసి తిరుపతికి చేరుకున్నారు. రేణిగుంట విమానాశ్రయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న సమయంలో ఆమె 'జై ఆంధ్ర' అని నినాదం చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తన రాక సందర్భంగా ఏపీలోని శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారని కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో తాము ప్రారంభించబోతున్న రాజకీయ పార్టీకి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని అన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# కులదూషణలు చేస్తూ దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు

**హన్మకొండ, 05 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా పరిధిలోని ఒక గ్రామంలో యువకుడిపై కులదూషణలు చేస్తూ దాడి చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు వ్యక్తులపై ఎస్సీ/ఎస్టీ అఘాయిత్య నిరోధక చట్టం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హనుమకొండ జిల్లాకు చెందిన రేకుంట ప్రబాస్ (26) అనే యువకుడు గ్రామంలో నివసిస్తున్నాడు. ఈ నెల 1వ తేదీన రాత్రి సుమారు 8 గంటల సమయంలో అతను గ్రామంలో ఉండగా, అదే గ్రామానికి చెందిన పింటి అశోక్, కోక్రాండ నవీన్, పందుల రాజేష్ అనే వ్యక్తులు అతని వద్దకు వచ్చి వాగ్వాదానికి దిగినట్లు తెలిసింది. ఈ సందర్భంగా వారు ప్రబాస్‌ను కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా దాడి చేసినట్లు బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అంతేకాకుండా దాడి సమయంలో నిన్ను గ్రామంలో ఉండనివ్వమని, ప్రాణహానీ చేస్తామని బెదిరించినట్లు కూడా ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనలో ప్రబాస్‌కు గాయాలు కావడంతో పాటు మానసికంగా కూడా వేధింపులకు గురైనట్లు తెలిపాడు. దాడి అనంతరం బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా క్రైం నంబర్ 67/2026గా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. భారతీయ దండన చట్టంలోని 351(2), 392 ఆర్/డబ్ల్యూ 3(5) బిఎన్ఎస్ సెక్షన్లతో పాటు ఎస్సీ/ఎస్టీ (అత్యాచార నివారణ) చట్టం 1989లోని సెక్షన్ 3(1)(ఆర్), 3(1)(ఎస్) కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతున్నదని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. గ్రామంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని కూడా పేర్కొన్నారు.




# నూతన సాంకేతికతతో ఆధునిక వ్యవసాయం చేపట్టాలి

**అధిక సాంద్రత పత్తి సాగు (హెచ్.డి.పి.ఎస్)పై కిసాన్ మేళా**

**కలెక్టర్ డా. సత్య శారద పిలుపు**






**వరంగల్, 05 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు నూతన సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ ఆధునిక వ్యవసాయాన్ని చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. పి.వి. నరసింహ రావు తెలంగాణ వేటేరినరీ యూనివర్సిటీ పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఠ హెడ్ డాక్టర్ అరుణ జ్యోతి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగు (ఛ్ డి పి స్ )పై కిసాన్ మేళా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్, రైతుల కోసం ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ స్టాళ్లను ప్రారంభించి పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, పంటల నిర్వహణ విధానాలు, యంత్రాంగ వినియోగం, పంట రక్షణ చర్యలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను సందర్శించి రైతులతో ముచ్చటించారు. కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా 2023--2025 మధ్య నిర్వహించిన అధిక సాంద్రత పత్తి సాగు కార్యక్రమాలు, శిక్షణలు మరియు ఫలితాలను ప్రతిబింబించే రెండు సంవత్సరాల కార్యకలాపాల సీడీని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని, కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలు, శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట మార్పిడి పద్ధతిని అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్ మాట్లాడుతూ, అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతి ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధ్యమవుతాయని, గులాబీ రంగు పురుగు ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యాన, మత్స్యశాఖ అధికారులు, అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ప్రతినిధులు, కేవీకే శాస్త్రవేత్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ కిసాన్ మేళా రైతులకు శాస్త్రీయ వ్యవసాయం పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు ఆధునిక పద్ధతులను ప్రోత్సహించే వేదికగా నిలిచింది.

# తెలంగాణలో మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ తో పాటు ఉచితంగా 30 రకాల వైద్య పరీక్షలు

**హెల్త్ మిషన్-100 పేరుతో భారీ కార్యక్రమానికి**

**శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం**

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కార్యక్రమం ప్రారంభం**

**ఆరు నెలల పాటు కొనసాగనున్న వైద్య పరీక్షలు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం 'హెల్త్ మిషన్-100' (100 రోజుల ఆరోగ్య మిషన్) పేరుతో ఒక భారీ వైద్య విప్లవానికి శ్రీకారం చుట్టింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో రూపొందించిన ఈ కార్యక్రమం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న ప్రారంభం కానుంది. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, పిల్లలు, వృద్ధుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ, అత్యాధునిక డయాగ్నస్టిక్ సేవలను నేరుగా పేదల ముంగిటకే చేర్చడం ఈ మిషన్ ప్రధాన ఉద్దేశం. ఈ హెల్త్ స్క్రీనింగ్ ప్రక్రియను రాబోయే ఆరు నెలల పాటు నిరంతరాయంగా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 42 లక్షల నుండి 46 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రాధాన్యతనిస్తున్నారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ నెట్‌వర్క్ ద్వారా ప్రతి మహిళకు సుమారు 30 రకాల కీలకమైన వైద్య పరీక్షలను పూర్తి ఉచితంగా నిర్వహించనున్నారు. సాధారణ రక్త పరీక్షలతో పాటు మహిళలను వేధిస్తున్న క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు ప్రత్యేకంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను కూడా ఇందులో చేర్చడం గమనార్హం. ఈ మొత్తం ప్రక్రియను నాలుగు దశల్లో విభజించి, ఆరు నెలల కాల పరిమితిలోగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పరీక్షలతో పాటు ప్రతి లబ్ధిదారునికి ఒక 'డిజిటల్ హెల్త్ ప్రొఫైల్'ను ప్రభుత్వం రూపొందిస్తోంది. దీనివల్ల భవిష్యత్తులో అత్యవసర చికిత్స అవసరమైనప్పుడు వారి వైద్య చరిత్ర ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండి, సకాలంలో సరైన చికిత్స అందించేందుకు వీలవుతుంది. వీటితో పాటు రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులపై అవగాహన, పాలీ క్లినిక్‌ల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాల కల్పనను కూడా ఈ 100 రోజుల మిషన్‌లో అంతర్భాగం చేశారు. 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం, తెలంగాణ మహిళా లోకానికి ఒక బలమైన ఆరోగ్య రక్షణ కవచంలా నిలుస్తుందని మంత్రి దామోదర రాజనర్సింహ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కండ్లు చెదిరే కళాత్మక కార్యక్రమం

**నేటినుండి కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రూబీ జస్ట్.**

**విలువలతో కూడిన కార్యక్రమాన్ని విద్యార్థులు నిర్వహించుకుంటున్నారు.**

**కార్యక్రమానికి సరిపడా నిధులను విద్యార్థులు సమకూర్చుకున్నారు.**

**అతిథులు ఆశ్చర్యపోయే విధంగా కార్యక్రమ నిర్వాహణ ఉంటుంది.**

**కల్చరల్ కార్యక్రమాలకు కొదువలేదు**

**సాంకేతిక పరిజ్ఞానాన్ని పరీక్షించుకోనున్న ఆయా కళాశాలల విద్యార్థులు.**

**కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే.బిక్షాలు.**







**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కళాత్మక విలువలను పెంపొందించుకోవాలని కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కే.భిక్షాలు పిలుపునిచ్చారు.గురువారం సాయంత్రం కేయూ మహిళ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం ముందు విద్యార్థినిలు ప్రదర్శించిన ప్లాస్మాబ్ కార్యక్రమంతో రూబీ జస్ట్ 2026 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ అధికారికంగా వెల్లడించారు.విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యతతో కూడిన విలువలను అభివృద్ధి పరచుకోవడం తోపాటు కల్చరల్ కార్యక్రమాలలో నైపుణ్యతలోని ఎదుగుదలను అలవర్చుకోవాలన్నారు. విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో మార్చి 6వ తేదీ (శుక్రవారం) ఉదయం 11.00 గంటలకు కళాశాల ఆడిటోరియంలో "రూబీ జెస్ట్--26 (రూబీ జస్ట్ --26)" టెక్నికల్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రూబీ జెస్ట్--26 అధ్యక్షులు ఆచార్య కె. భిక్షాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య ఎం. సదానందం, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి పాల్గొంటారని తెలిపారు. ప్రత్యేక అతిథిగా వరంగల్ ఎన్ఐటి స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య కె.కిరణ్ కుమార్ హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అకాడమిక్ కోఆర్డినేటర్లుగా డాక్టర్ టి. అర్చన, ఎం. వేణుగోపాల్ రెడ్డి, కన్వీనర్‌గా ఎం. సురేందర్ వ్యవహరిస్తారని ఆచార్య కె. భిక్షాలు తెలిపారు. మొదటిరోజు జరగబోయే కార్యక్రమంలో ప్రారంభోత్సవ కార్యక్రమం తదుపరి జరగబోయే సాంకేతిక పరిజ్ఞాన ప్రదర్శన పోటీ నిర్వహణలో ఆయా కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు సాంకేతికపరమైన అంశాలపై నిర్వహించబోయే పేపర్ ప్రజెంటేషన్ కొరకు,సాంకేతిక ప్రాజెక్టుల నిర్మాణాలను అంశాలవారీగా ప్రదర్శించడం కొరకు ఇప్పటికే 228 అప్లికేషన్స్ ఆన్లైన్లో చేరువవ్వగా వాటితో పాటు నేరుగా వచ్చే అప్లికేషన్స్ కూడా స్వీకరించబడతాయని కార్యక్రమానికి సంబంధించిన అకాడమీ కోఆర్డినేటర్లు,కన్వీనర్ తెలిపారు.కళాశాల విద్యా ప్రావిణ్యతతో పాటు కళాశాల కల్చరల్ నైపుణ్యాన్ని స్నేహపూర్వక భావంతో బాహ్య ప్రపంచానికి తెలియజేయాలనే ఉత్సాహంతో ఏర్పాటు చేయబడుతున్న ఈ కార్యక్రమానికి సంబంధించి విద్యార్థినిలు ఆర్థిక వనరులను సమకూర్చుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం.ప్రారంభం మొదలుకొని కార్యక్రమం చివరి వరకు కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల సిబ్బంది ప్రత్యేక దృష్టి ఉంటుందని ఎట్టి పరిస్థితుల్లో ఇతరులను కళాశాల ప్రాంగణంలోనికి అనుమతించబోమని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల కోసం పోలీస్ శాఖ సహాయం తీసుకుంటున్నామని కార్యక్రమం నిర్వహణ అనుమతులకు సహకరించిన కేయూ వీసి, రిజిస్ట్రార్లకు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్యకి భిక్షాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేడు మధ్యాహ్నం జరగబోయే వివిధ పోటీలల్లో ప్రాజెక్ట్ ఎక్స్పో, పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, ప్రోగ్రాం డీ బగ్గింగ్ జరుగుతాయి అవి కార్యక్రమానికి ప్రత్యేకంగా నిలిచే ఆస్కారం ఉందని తెలిపారు.ముగింపు సమావేశంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారని కార్యనిర్వాహక సభ్యులు తెలియజేయడం జరిగింది.

# ఏపీ అసెంబ్లీలో అస్వస్థతకు గురైన హోంమంత్రి అనిత


**ఏపీ హోంమంత్రి వంగలపూడి అనితకు అస్వస్థత**

**అసెంబ్లీ సమావేశాల సమయంలో నలతగా ఉండటంతో ఆసుపత్రికి తరలింపు**

**గత వారం రోజులుగా తీరికలేని షెడ్యూలే కారణమని సమాచారం**

**ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపిన వ్యక్తిగత సిబ్బంది**

**విజయవాడ, జై భీమ్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత అస్వస్థతకు గురయ్యారు. నేడు అసెంబ్లీ సమావేశాల సమయంలో ఆమెకు స్వల్పంగా నలతగా అనిపించడంతో, వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆమెను విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అనితకు రక్తపోటు (బీపీ) పెరిగినట్టు వైద్యులు తెలిపారు. ఈ రోజు ఉదయం నుంచి అనిత శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ప్రధానంగా తిరుమల లడ్డూ వ్యవహారంపై జరిగిన చర్చలో కూడా ఆమె భాగమయ్యారు. మండలి సమావేశాలు వాయిదా పడిన తర్వాత, అసెంబ్లీ కొనసాగుతున్న సమయంలో ఆమె అస్వస్థతకు లోనయ్యారు. దీంతో వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. గత వారం రోజులుగా అసెంబ్లీ సమావేశాలు, వరుస కార్యక్రమాలతో హోంమంత్రి తీరిక లేకుండా గడుపుతున్నారు. నిరంతర పని ఒత్తిడి, సరైన విశ్రాంతి లేకపోవడం వల్లే ఆమె నీరసించిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. హోంమంత్రి ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె వ్యక్తిగత సిబ్బంది స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని, విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని వైద్యులు సూచించినట్లు సమాచారం. అంతా సవ్యంగా ఉంటే ఈ రోజు సాయంత్రానికే ఆమె ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

# గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

**గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో**

**కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు**

**2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు**

**కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు**

**సిద్ధం చేస్తున్న ప్రభుత్వం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది. 2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.


# కందిపప్పు ఎక్కువగా తింటున్నారా..?



మన రోజువారీ ఆహారంలో కందిపప్పు ముఖ్యమైన భాగం. కానీ ఇటీవల కల్తీ సమస్య పెరుగుతోంది. కేసరి పప్పు అనే విషపూరిత పదార్థాన్ని దీనిలో కలుపుతున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది అంటున్నారు. మన ఆహారంలో ప్రోటీన్ ప్రధానమైన మూలకం. దానిని అందించేవాటిలో పప్పులు ముఖ్యమైనవి. అందులోను కందిపప్పు మన భారతీయ ఆహారంలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ముఖ్యంగా సాంబార్, పప్పు కూరలు తయారీలో కందిపప్పును విరివిగా ఉపయోగిస్తారు. కానీ ప్రస్తుతం దీనిలో కల్తీ ఎక్కువవుతోందనే సమాచారం ఆందోళన కలిగిస్తోంది. కేసరి పప్పు అనే రసాయనాలతో కలిపిన విషపూరిత పప్పును కల్తీ చేస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యానికి హానికరమని, దీని వల్ల తీవ్రమైన నరాల సమస్యలు, క్యాన్సర్ వంటి జబ్బులు వస్తాయని సూచిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన పరిశోధనల్లో మార్కెట్లో లభిస్తున్న కందిపప్పులో కేసరి పప్పును కలుపుతున్నట్లు గుర్తించారు. ఈ కేసరి పప్పు అసలు తినదగినది కాదు. ఇది కలుపు మొక్కల ద్వారా పెరిగే విషపూరిత పదార్థం. దీన్ని తినడం వల్ల ముఖ్యంగా నరాల వ్యవస్థ దెబ్బతింటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని ఎక్కువగా తింటే కాళ్లు, చేతులు నెమ్మదిగా పని చేయకపోవడం, నడవలేకపోవడం లాంటి సమస్యలు వస్తాయి. దీన్ని లాథిరిజం అని అంటారు. దీని ప్రభావం శాశ్వతంగా ఉండే ప్రమాదం ఉంది. అంతేకాకుండా వ్యాపారులు ఈ కల్తీని గుర్తించకుండా ఉండేందుకు టార్ట్రాజిన్ అనే రసాయనాన్ని ఉపయోగిస్తున్నారు. ఇది ఒక రకమైన ఆహార రంగు పదార్థం. దీని వల్ల క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. దీని ప్రభావం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. కేసరి పప్పు కందిపప్పును పోలి ఉంటుంది. అయితే దీని ఆకారం కొద్దిగా చతురస్రాకారంలో ఉంటుంది. కొంతమంది వ్యాపారులు తక్కువ ధరలో లభించే ఈ పప్పును అసలు కందిపప్పులో కలిపి అమ్ముతున్నారు. దీని వల్ల సామాన్య వినియోగదారులకు అసలు పప్పు, కల్తీ పప్పు మధ్య తేడా గుర్తించడం కష్టం అవుతోంది. ఇంట్లోనే ఈ పప్పులో కల్తీ ఉందో లేదో సులభంగా పరీక్షించుకోవచ్చు. దాని కోసం 10 గ్రాముల పప్పులో 25 మి.లీ నీరు పోసి, 5 మి.లీ హైడ్రోక్లోరిక్ ఆమ్లం వేసి చిన్న మంటపై వేడి చేయాలి. ఈ ప్రక్రియలో నీటి రంగు మారితే ఆ పప్పులో కల్తీ ఉందని అర్థం. అదనంగా సహజమైన కందిపప్పు నునుపుగా, గుండ్రంగా ఉంటుంది. అయితే కల్తీ కేసరి పప్పు త్రికోణాకారంలో ఉండే అవకాశం ఉంది. ప్రతిరోజు మనం తినే ఆహార పదార్థాలు మానవ ఆరోగ్యానికి ముప్పు కలిగించకూడదు. కాబట్టి నాణ్యమైన పప్పును మాత్రమే కొనుగోలు చేయాలి. గుర్తింపు పొందిన బ్రాండ్‌లను ఉపయోగించడం ఉత్తమం. మార్కెట్లో తక్కువ ధరకు లభించే నాణ్యత లేని పప్పులను కొనడం మానుకోవాలి.

# పుచ్చకాయలోని తెల్లని భాగం పొరబాటున ఎప్పుడైనా తినేశారా?

చాలా మందికి పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినడం అలవాటు. మిగిలిన ఆకుపచ్చ తొక్కను, దానికి అంటుకున్న తెల్లటి భాగాన్ని పారేస్తుంటాం. అయితే వైద్యులు పూర్తిగా భిన్నమైన విషయం ఒకటి చెబుతున్నారు. అందేంటంటే.. పుచ్చకాయలోని తెల్లని భాగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. వేసవిలో ప్రకృతి ప్రసాదించిన అద్భుత వరం పుచ్చకాయ. పండ్ల రారాజు మామిడి, లిచీ, పుచ్చకాయ వంటి అన్ని రకాల పండ్లు ఈ కాలంలో అధికంగా వస్తాయి. ముఖ్యంగా వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగించడంలో పుచ్చకాయకు మించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదు. అయితే మనలో చాలా మందికి పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినడం అలవాటు. మిగిలిన ఆకుపచ్చ తొక్కను, దానికి అంటుకున్న తెల్లటి భాగాన్ని పారేస్తుంటాం. అయితే వైద్యులు పూర్తిగా భిన్నమైన విషయం ఒకటి చెబుతున్నారు. అందేంటంటే.. పుచ్చకాయలోని తెల్లని భాగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. ఇందులో సిట్రుల్లైన్ అనే ఒక రకమైన అనావశ్యక అమైనో ఆమ్లం ఉంటుంది. పుచ్చకాయలోని తెల్లని భాగం తినడం వల్ల శరీరంలో దీని స్థాయి పెరుగుతుంది. సిట్రులిన్ మన రక్త నాళాలను విస్తరిస్తుంది. యుఎస్ నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం సిట్రుల్లైన్ కండరాలకు ఆక్సిజన్ అందిస్తుంది. ఫలితంగా పనితీరు పెరుగుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ హైపర్‌టెన్షన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. పుచ్చకాయలోని తెలుపు, ఇతర భాగాలు పెద్దలలో అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. పుచ్చకాయ తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు అనేక ప్రయోజనాలను కలిగి ఉంటాయనే సంగతి తెలిసిన విషయమే. ఫైబర్ ప్రేగు కదలికలకు సహాయపడుతుంది. పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు త్వరగా కడుపు నింపుతాయి. ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తాయి. బరువును నియంత్రించడంలో సహాయపడతాయి.



# డయాబెటిస్‌తో బాధపడుతున్నారా?




డయాబెటిస్ రోగులు కొన్నిసార్లు శరీరంలో వాపు సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి సమయంలో ఉల్లిపాయలు తినడం లాభదాయకం. ఈ రోజుల్లో హై బ్లడ్ షుగర్ లేదా డయాబెటిస్ సమస్య చాలా మంది వ్యక్తులలో సాధారణంగా కనిపిస్తోంది. ఈ వ్యాధికి పూర్తి స్థాయి నివారణ లేనప్పటికీ దీనిని నియంత్రణలో ఉంచడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి ప్రజలు అనేక రకాల ఇంటి చిట్కాలను పాటిస్తారు. మందులను ఉపయోగిస్తారు. అయితే, ఉల్లిపాయలు తినడం కూడా డయాబెటిస్ రోగులకు చాలా మేలు చేస్తుందని తెలుసుకోవడం ఆసక్తికరం. ఉల్లిపాయల్లో ఫోలేట్, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఉల్లిపాయలను వంటలో వేసుకుని తినవచ్చు. కానీ పచ్చి ఉల్లిపాయలు తినడం ఇంకా ఎక్కువ ప్రయోజనకరం. ఉల్లిపాయల్లో ఉండే క్వెర్సెటిన్ అనే యాంటీఆక్సిడెంట్ గుణం రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిని తినడం వల్ల శరీరం గ్లూకోజ్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచవచ్చు. ఉల్లిపాయల గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు డయాబెటిస్ రోగులకు ఎంతో మంచివి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచవు. అందుకే పచ్చి ఉల్లిపాయలను నిరభ్యంతరంగా తినవచ్చు. డయాబెటిస్ రోగులు కొన్నిసార్లు శరీరంలో వాపు సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి సమయంలో ఉల్లిపాయలు తినడం లాభదాయకం. ఉల్లిపాయల్లోని సల్ఫర్ సమ్మేళనాలు, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో, బరువు తగ్గడంలో కూడా ఉల్లిపాయలు ఉపయోగపడతాయి. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ రోగులకు బరువును నియంత్రణలో ఉంచడం చాలా ముఖ్యం. ఉల్లిపాయలను కూరల్లో కలిపి తినవచ్చు లేదా సలాడ్‌గా కూడా సేవించవచ్చు. డయాబెటిస్ రోగులకు ఉల్లిపాయలు ఒక సహజమైన, సులభమైన ఆహార ఎంపిక. దీనిని రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంతో పాటు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. అయితే ఏదైనా కొత్త ఆహారాన్ని డైట్‌లో చేర్చే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ముఖ్యంగా డయాబెటిస్‌తో ఇబ్బంది పడేవారు వైద్యులను సంప్రదించాలి.

## ఈ పండ్లు తింటే జీవితంలో గుండె జబ్బులు రావ్..




నేటి కాలంలో ఆరోగ్యంగా ఉండటం పెను సవాలే. మారిన జీవన శైలి, అనారోగ్యకరమైన ఆహారం ఆరోగ్య సమస్యలను పెంచుతున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరినీ హడలెత్తిస్తున్న ప్రధాన సమస్య గుండె సమస్యలు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ దీని బారీన పడుతున్నారు. నేటి కాలంలో గుండె జబ్బులు పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరినీ ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పటికే ఎంతో మంది యువకులు, చిన్న పిల్లలు గుండెపోటుతో మృతి చెందారు. దీనికంతటికీ కారణం మనం తినే ఆహారాలు, మన తప్పుడు దిన చర్యలే కారణం అంటున్నారు నిపుణులు. అందువల్ల, గుండె జబ్బులను ఎలా నివారించాలో నిపుణులు కొన్ని సలహాలు ఇస్తున్నారు. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన ఆహారం చాలా అవసరం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి దోహదం చేసే 5 రకాల పండ్లు ఇవే. బ్లూబెర్రీస్‌లో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు. ఇవి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. రక్తపోటును తగ్గిస్తుంది. యాపిల్స్ ఫైబర్ కు మంచి మూలం. గుండెకు మేలు చేసే ఆమ్లాలు ఇందులో అధికంగా ఉంటాయి. పెక్టిన్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను సక్రమంగా ఉంచుతుంది. ప్రతిరోజూ ఒక ఆపిల్ తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దానిమ్మ గుండె ఆరోగ్యానికి మేలు చేసే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. దీన్ని తినడం రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. గుండె సామర్థ్యం పెరుగుతుంది. రక్తపోటు, పిత్త సమతుల్యతను కాపాడుకోవడం సాధ్యమవుతుంది.అవకాడోలు గుండెకు ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటాయి. ఇందులో పొటాషియం, విటమిన్ కె అధికంగా ఉంటాయి. ఇందులో ఫోలేట్ అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడో జీర్ణక్రియ, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నారింజలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రిస్తుంది.

## ఈ సమస్యలు ఉన్నవారు ఖర్జూర పండ్లు తినకూడదు..!



ఆరోగ్య నిపుణుల ప్రకారం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే అలాంటి పరిస్థితిలో ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోకుండా ఖర్జూరాన్ని మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. ఖర్జూరం తినడం వల్ల ఆరోగ్యానికి సంబంధించిన అనేక తీవ్రమైన సమస్యలు తొలగిపోతాయి. అందుకే ఆరోగ్య నిపుణులు ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో ఖర్జూరాన్ని చేర్చుకోవాలని సలహా ఇస్తారు. నిపుణుల ప్రకారం.. సరైన మోతాదులో సరైన విధానంలో ఈ డ్రై ఫ్రూట్‌ను ఆహార ప్రణాళికలో చేర్చుకుంటే మొత్తం ఆరోగ్యం చాలా వరకు మెరుగుపడుతుంది. అయితే, ఖర్జూరం తినడం వల్ల కొందరి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం కూడా పడవచ్చు. అందువల్ల కొన్ని సందర్భాల్లో ఈ వారు ఖర్జూరాన్ని ఆహారంలో తీసుకోకుండా ఉండాలి. ఆరోగ్య నిపుణుల ప్రకారం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే అలాంటి పరిస్థితిలో ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోకుండా ఖర్జూరాన్ని మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. అలాగే, అధిక మోతాదులో ఖర్జూరం తీసుకోవడం వల్ల మీ బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ఊబకాయం నుండి విముక్తి పొందాలనుకుంటే ఖర్జూరం తినడం మానుకోవడం మంచిది. డయేరియా సమస్యతో బాధపడుతున్న రోగులు కూడా ఈ డ్రై ఫ్రూట్‌ను తినకుండా ఉండాలి. ఖర్జూరంలో ఉండే కొన్ని పదార్థాలు డయేరియా సమస్యను మరింత పెంచే పని చేస్తాయి. అంతేకాకుండా అధిక మోతాదులో ఖర్జూరం తినడం వల్ల మలబద్ధకం సమస్య కూడా పెరగవచ్చు. గర్భం దాల్చిన సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఇలాంటి పరిస్థితిలో గర్భిణీ స్త్రీలు కూడా ఎక్కువగా ఖర్జూరం తినకూడదు. వైద్యుడి సలహా లేకుండా ఈ డ్రై ఫ్రూట్‌ను తినకపోవడమే మంచిది. అంతేకాకుండా ఖర్జూరం తినడం వల్ల అలర్జీ ఉంటే ఈ డ్రై ఫ్రూట్‌ను మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. ఖర్జూరం  తినడం వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అలాగే కొన్ని పరిస్థితుల్లో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. దీన్ని సమతుల్యంగా తీసుకుంటే శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరంగా చూద్దాం!

## రాత్రి భోజనంలో అన్నం తింటున్నారా?



దాదాపు ప్రతి ఇంటిలోనూ అన్నం ప్రధాన ఆహారం. చాలా మంది మధ్యాహ్నం, రాత్రి భోజనానికి అన్నం తినడానికి ఇష్టపడతారు. కానీ రాత్రిపూట అన్నం తినడం ఆరోగ్యానికి మంచిదా? అనే సందేహం పలువురికి ఉంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బియ్యం మన శరీరానికి శక్తిని, అవసరమైన పోషకాలను అందిస్తున్నప్పటికీ రాత్రిపూట ఆలస్యంగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. బియ్యంలో సాధారణంగా కార్బోహైడ్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది శరీరానికి శక్తిని ఇస్తుంది. అయితే రాత్రిపూట మన శారీరక శ్రమ చాలా తక్కువగా ఉంటుంది కాబట్టి, కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల అదనపు కేలరీలు పేరుకుపోతాయి. అంతేకాకుండా నిద్రలో శరీర జీవక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల అదనపు కేలరీలను బర్న్ చేయడం కష్టమవుతుంది. ఇది కాలక్రమేణా బరువు పెరగడానికి దారితీస్తుంది. తెల్ల బియ్యం అధిక గ్లైసెమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. దీని అర్థం ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ముఖ్యంగా మధుమేహం లేదా ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారికి రాత్రి భోజనంలో అన్నం తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. కాలక్రమేణా ఇది టైప్ 2 డయాబెటిస్, ఇతర జీవక్రియ రుగ్మతల ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి, మంచి ఆహారాన్ని ఎంచుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి మంచి మార్గం. చాలా మందికి రాత్రి భోజనంలో అన్నం తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. అంతేకాకుండా బియ్యంలోని కార్బోహైడ్రేట్లు జీర్ణక్రియను నెమ్మదింపజేస్తాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో జీర్ణక్రియ సరిగా లేని వారికి, రాత్రి భోజనానికి అన్నం తినడం వల్ల ఆమ్లత్వం, ఆపాన వాయువు ఏర్పడతాయి. ఇది మీ నిద్రను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. బియ్యంలో నిద్రను ప్రోత్సహించే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉండటం వల్ల ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రాత్రిపూట క్రమం తప్పకుండా అన్నం తినడం వల్ల పొట్ట దగ్గర కొవ్వు పెరుగుతుంది. తెల్ల బియ్యంలో శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇందులో ఫైబర్ తక్కువగా ఉంటుంది. దీనిని అధికంగా తీసుకోవడం వల్ల బొడ్డు చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. బియ్యం బదులుగా ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుకోవచ్చు. రాత్రిపూట రోటీ లేదా చపాతీ, రాగి, కూరగాయల సూప్ వంటి ఆహారాలు తినడానికి ప్రయత్నించాలి.




## మరోసారి రియల్ హీరో అనిపించుకున్న సోనూ..

**దుబాయ్ బాధితులకు ఆపన్నహస్తం**
**దుబాయ్‌లో చిక్కుకున్న ప్రయాణికులకు సోనూ సూద్ సాయం**
**బాధితులకు ఉచితంగా వసతి కల్పిస్తానని ప్రకటన**
**కోవిడ్ సమయంలోనూ లక్షలాది మందికి అండగా నిలిచిన నటుడు**
**మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారని నెటిజన్ల ప్రశంసలు**

ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ముందుకొచ్చే నటుడు సోనూ సూద్ మరోసారి తన పెద్ద మనసును చాటుకున్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులు హఠాత్తుగా నిలిచిపోవడంతో దుబాయ్‌లో చిక్కుకుపోయిన వందలాది మంది ప్రయాణికులకు ఆయన అండగా నిలిచారు. విమానాలు రద్దు కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న వారికి ఉచితంగా వసతి కల్పిస్తానని ప్రకటించి, మరోసారి రియల్ హీరో అనిపించుకున్నారు. సహాయం కావాల్సిన వారు ఎలాంటి సందేహం లేకుండా తనను సంప్రదించాలని సోనూ సూద్ కోరారు. తన ఇన్‌స్టాగ్రామ్‌కు సందేశం పంపిస్తే, తన బృందం వెంటనే స్పందించి సహాయం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సహాయానికి ఎలాంటి షరతులు వర్తించవని, ఏ దేశస్థులైనా సరే కష్టాల్లో ఉన్నవారికి తోడుగా నిలబడటమే మన కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. "ఇలాంటి సంక్షోభ సమయంలో మనుషులుగా ఒకరికొకరం అండగా ఉండటం చాలా ముఖ్యం" అని సోనూ సూద్ తన సందేశంలో తెలిపారు. సోనూ సూద్ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఇది మొదటిసారి కాదు. కరోనా మహమ్మారి దేశాన్ని అతలాకుతలం చేస్తున్న సమయంలో ముఖ్యంగా లాక్‌డౌన్ విధించినప్పుడు ఆయన చేసిన సేవలు అజరామరం. పట్టణాలు, నగరాల్లో చిక్కుకుపోయిన లక్షలాది మంది వలస కార్మికులను వారి సొంత ఊళ్లకు పంపేందుకు ప్రత్యేక బస్సులు, రైళ్లు, చివరికి విమానాలు కూడా ఏర్పాటు చేశారు. దేశ, విదేశాల్లో చిక్కుకున్న విద్యార్థులను, ఇతర భారతీయులను స్వదేశానికి రప్పించారు. ఆయన సేవలకు దేశవ్యాప్తంగా ప్రజలు నీరాజనాలు పలికారు. అప్పటి నుంచి ఆయన్ను అభిమానులు, ప్రజలు 'రియల్ హీరో'గా పిలుచుకుంటున్నారు. ఇప్పుడు మరోసారి విదేశాల్లో ఇబ్బందులు పడుతున్న వారికి సాయం చేయడానికి ముందుకు రావడంతో సోషల్ మీడియాలో ఆయనపై ప్రశంసల వర్షం కురుస్తోంది. సంక్షోభ సమయాల్లో మానవత్వానికి అసలైన చిరునామా సోనూ సూద్ అని నెటిజన్లు కొనియాడుతున్నారు. ఆయన ప్రకటనతో ధైర్యం పొందిన పలువురు ప్రయాణికులు ఇప్పటికే సహాయం కోసం సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. కష్టకాలంలో ఆయన అందిస్తున్న భరోసా ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

## వారం ముందే 'ఉస్తాద్ భగత్ సింగ్' రాక... కొత్త రిలీజ్ డేట్ ఇదే!




పవర్ స్టార్ పవన్ కల్యాణ్, డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో ప్రతిష్మాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమా కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న అభిమానులకు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఒకేసారి రెండు అదిరిపోయే అప్‌డేట్స్ ఇచ్చింది. ముందుగా ప్రకటించిన తేదీ కంటే వారం ముందే ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు ప్రకటించి, ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. ముందుగా ఈ నెల 26న విడుదల చేయాలని భావించిన ఈ చిత్రాన్ని, ఇప్పుడు వారం ముందుకు జరిపి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. "మా ఉస్తాద్ బాక్సాఫీస్ వద్ద భారీ సంబరాలు మొదలుపెట్టడానికి వారం ముందే వస్తున్నారు" అంటూ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. విడుదల తేదీ మార్పునకు ఒకరోజు ముందే ఈ చిత్ర బృందం మరో కీలక ప్రకటన చేసింది. ఈ సినిమాకు సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ (డీఎస్పీ) పనిచేస్తుండగా, ఇప్పుడు నేపథ్య సంగీతం (దీ+వీ) బాధ్యతలను స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌కు అప్పగించినట్లు తెలిపింది. దీంతో ఈ సినిమాకు ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు పనిచేయనుండటం విశేషం. ఈ మార్పుపై మైత్రీ మూవీ మేకర్స్ ఒక అధికారిక ప్రకటన విడుదల చేస్తూ స్పష్టతనిచ్చింది. 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి వచ్చిన పాటలకు అద్భుతమైన స్పందన వచ్చిందని, డీఎస్పీ అద్భుతమైన పాటలు ఇచ్చారని ప్రశంసించింది. అయితే, నేపథ్య సంగీతం కోసం డీఎస్పీకి ఫైనల్ రీల్స్ పంపడంలో తమ వైపు నుంచి ఆలస్యం జరిగిందని నిర్మాణ సంస్థ అంగీకరించింది. దీనివల్ల ఆయన ఇతర కమిట్‌మెంట్ల కారణంగా సమయం కేటాయించలేకపోతున్నారని తెలిపింది. ఈ క్రమంలోనే డీఎస్పీతో చర్చించి, ఇద్దరి పరస్పర అంగీకారంతో నేపథ్య సంగీతం బాధ్యతలను తమన్‌కు అప్పగించినట్లు స్పష్టం చేసింది. ఇకపై ఈ చిత్రానికి పాటలను డీఎస్పీ అందిస్తుండగా, నేపథ్య సంగీతాన్ని తమన్ సమకూర్చనున్నారు. సినిమా నిర్మాణంలో ఎలాంటి జాప్యం జరగకుండా ఉత్తమ ఫలితం అందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ పేర్కొంది. ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు ఒకే సినిమాకు పనిచేయడం అభిమానులకు పండగ లాంటి వార్త అని, థియేటర్లలో ఇది ఒక మర్చిపోలేని అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది.



# మంచు మనోజ్ సినిమాలో మెరవనున్న రాశి ఖన్నా

**పీరియాడిక్ విజువల్ వండర్‌గా తెరకెక్కుతున్న 'డేవిడ్ రెడ్డి'**
**బ్రిటీష్ కాలం నాటి కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రం**
**ఐటెం సాంగ్ కోసం రాశి ఖన్నాను ఎంపిక చేసినట్టు టాక్**

టాలీవుడ్ యాక్షన్ స్టార్ మంచు మనోజ్ తన తాజా చిత్రం 'డేవిడ్ రెడ్డి'తో వెండితెరపై ఒక భారీ పీరియాడిక్ విజువల్ వండర్‌ను ఆవిష్కరించబోతున్నారు. హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ ఫిల్మ్ నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాలో మాస్ ఆడియన్స్‌ను ఉర్రూతలూగించే ఒక స్పెషల్ సాంగ్‌ను ప్లాన్ చేశారట. ఇందులో మనోజ్‌తో కలిసి స్టెప్పులు వేయడానికి గ్లామరస్ బ్యూటీ రాశి ఖన్నాను ఎంపిక చేసినట్లు సమాచారం. సీరియస్ కథాంశంతో సాగే ఈ సినిమాలో రాశి ఖన్నా చేసే ఈ ఐటెం సాంగ్ ఒక ఊపు ఊపుతుందని చిత్ర బృందం భావిస్తోంది. ఇక ఈ సినిమా కథా నేపథ్యం విషయానికొస్తే.. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ పాలకుల గుండెల్లో నిద్రపోయిన 'డేవిడ్ రెడ్డి' అనే వీర యోధుడి పోరాట గాథ ఇది. ఆ కాలం నాటి పరిస్థితులను కళ్లకు కట్టేలా చూపిస్తూనే, మనోజ్ పాత్రను అత్యంత శక్తిమంతంగా తీర్చిదిద్దారు. ఈ సినిమాలో హీరో వాడే 700 కేజీల బరువున్న 'వార్ డాగ్' అనే స్పెషల్ బైక్ ఇప్పటికే సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో మరియా రియాబోషప్క కథానాయికగా నటిస్తుండగా, 'ఖ+ఖీ' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం ఈ భారీ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనుంది.